# తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs)

## 1. కస్తూరి విజయం అంటే ఎవరు?

కస్తూరి విజయం అనేది రచయితలకు వారి పుస్తకాలను (ప్రింట్, డిజిటల్, మరియు ఆడియో) రూపంగా ప్రచురించడం, ఇతర ప్రచురణ, అమ్మకాల విషయాల్లో మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన అంతర్జాతీయ వేదిక. ఇది రచయితలు, పాఠకుల మధ్య అనుసంధానాన్ని ఏర్పరుస్తుంది. అలాగే, సులభమైన షరతులతో ఉన్న ఒప్పందం ద్వారా రచయితల రచనలను రక్షిస్తుంది.

## 2. నేను నా పుస్తకంపై హక్కులను ఎలా పొందవచ్చు?

మీరు రచయితగా, మీ పుస్తకంపై పూర్తిగా హక్కులు కలిగి ఉంటారు. కస్తూరి విజయం మీ హక్కులను రక్షించడంలో సహాయపడుతుంది. మేము ISBN అందించడం ద్వారా మీ పుస్తకానికి గుర్తింపు కల్పిస్తాము. మా భాగస్వాముల ద్వారా విక్రయాలను సులభతరం చేయడంతో పాటు మధ్యవర్తులుగా పని చేస్తూ, విక్రేతలతో నాన్-ఎక్స్క్లూజివ్ ఒప్పందాలను కుదుర్చుకుని, మీ కంటెంట్‌ను సురక్షితంగా ఉంచు తాం.

## 3. ISBN అంటే ఏమిటి, నా పుస్తకానికి ఒక ISBN ఎలా దక్కుతుంది?

ISBN (అంతర్జాతీయ ప్రమాణ పుస్తక సంఖ్య) అనేది 13 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య. పుస్తక విక్రేతలు, గ్రంథాలయాలు ఈ ISBN ద్వారా  పుస్తకాలను గుర్తించడానికి, క్రమబద్ధీకరించడానికి ఉపయోగిస్తారు. మేము ప్రతి పుస్తకానికి ప్రత్యేక ISBN కేటాయిస్తాం, ఇది పుస్తక వెనుక కవర్‌పై కనిపిస్తుంది. ప్రింటెడ్ మరియు ఈ-బుక్ వెర్షన్‌లకు వేర్వేరు ISBNలు అవసరం. ISBN కేటాయింపు ప్రక్రియను కస్తూరి విజయం పూర్తిగా నిర్వహిస్తుంది.

## 4. నేను నా పుస్తకపు అమ్మకాల గురించి దాని మీద నాకు వచ్చే రాయల్టీ గురించి ట్రాక్ చేసుకోగలనా?

అవును, మీరు మీ రచయిత డ్యాష్‌బోర్డ్ ద్వారా వివిధ మార్కెట్లలో మీ పుస్తక అమ్మకాల ట్రెండ్‌ను నేరుగా పరిశీలించవచ్చు. అలాగే, రాయల్టీ వివరాలను ట్రాక్ చేయడం, చెల్లింపులను అభ్యర్థించడంతో పాటు ప్రత్యేకమైన తక్కువ ధరతో రచయిత కాపీలు ఆర్డర్ చేసుకునే అవకాశం కూడా ఉంటుంది.

## 5. నా పుస్తకం ధరను ఎవరు నిర్ణయిస్తారు, ఏ ప్రాతిపదిక మీద నిర్ణయిస్తారు?

మీ పుస్తకం ధరను ఉత్పత్తి వ్యయాన్ని ఆధారంగా నిర్ణయిస్తారు, ఇందులో పేజీల సంఖ్య, రూపకల్పన, పరిమాణం, మార్కెట్‌లో ఎవైలబిలిటీ వంటి అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఒక్కో అమ్ముడైన పుస్తకానికి భారత్‌లో ₹30, అంతర్జాతీయంగా $1 రాయల్టీగా కస్తూరి విజయం అందిస్తుంది.

## 6. నా పుస్తకం ప్రింట్ చేయడానికి మినిమం ఆర్డర్ సంఖ్య ఎంత?

కస్తూరి విజయం ప్రింట్-ఆన్-డిమాండ్ (POD) మోడల్‌ను ఉపయోగిస్తుంది. కాబట్టి మేము ఆర్డర్ అందుకున్నప్పుడు మాత్రమే పుస్తకాన్ని ప్రింట్ చేస్తాం. ప్రపంచవ్యాప్త ప్రింటింగ్ భాగస్వాములతో కలిసి మీ పుస్తకాన్ని డిమాండ్ ప్రకారం ప్రింట్ చేసి డెలివరీ చేస్తాం. కస్తూరి విజయం లేదా ఇతర ఈ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు అయిన అమెజాన్ మరియు ఫ్లిప్కార్ట్ ద్వారా ఆర్డర్ చేసిన పాఠకులకు ఎప్పటికప్పుడు ఫ్రెష్ ప్రింటింగ్ బుక్స్ సరికొత్తగా లభిస్తాయి.

## 7. బుక్ పబ్లిష్ చేసిన తర్వాత నాకు ఏదైనా సహాయం అవసరం అయితే నాకు సపోర్ట్ దొరుకుతుందా?

ఖచ్చితంగా దొరుకుతుంది. మా కస్టమర్ కేర్ బృందం రచయితల సంతృప్తిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుంది. మీరు ఎప్పుడైనా ఇమెయిల్ ద్వారా మా సహాయ బృందాన్ని సంప్రదించవచ్చు.

**8. నా తోటి సహ రచయితలకు కస్తూరి విజయం ని రిఫర్ చేయడం వలన నాకు ఏమైనా లాభం ఉంటుందా?**

అవును, మా రిఫెరల్ ప్రోగ్రామ్‌లో చేరి, రచయితలు, సంపాదకులు, అనువాదకులు, పుస్తక సమీక్షకులు లేదా పుస్తక పరిశ్రమలో బలమైన సంబంధాలు ఉన్న వ్యక్తులను సూచించడం ద్వారా మీరు రిఫెరల్ పాయింట్స్ పొందవచ్చు.

మీ సూచన ద్వారా చేరిన వ్యక్తి వివరాలను మా బృందం ధృవీకరించిన తరువాత, మీ రచయిత డ్యాష్‌బోర్డ్‌లో 'పాయింట్లు' జమ చేయబడతాయి.

**9. ఒకవేళ ఎవరైనా రచయిత, తన ఆథర్ పాయింట్స్'ని దుర్వినియోగం చేస్తే ఏమవుతుంది?**

ఎవరైనా రచయిత తన ఆథర్ పాయింట్స్ దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయితే ఆ రచయిత ఖాతాను రద్దు చేసి ఆథర్ పాయింట్స్'ని కస్తూరి విజయం స్వాధీనపర్చుకోవడం జరుగుతుంది.

**10. నేను నా రిఫెరల్ స్టేటస్'ని ఎలా ట్రాక్ చేయగలను?**

మీరు మీ డ్యాష్‌బోర్డ్ ద్వారా మీ రిఫెరల్ స్టేటస్'ని ట్రాక్ చేసుకోవచ్చు. మీరు సూచించిన వ్యక్తి ప్యాకేజీ కొనుగోలు చేసినప్పుడు మీ ఇమెయిల్'కి అలెర్ట్ మెసేజ్ వస్తుంది.

**11. కస్తూరి విజయం రిఫెరల్ ప్రోగ్రామ్ ఇలా పనిచేస్తుంది:**

మీ ప్రత్యేక రిఫెరల్ లింక్‌ను మీ మిత్రులైన రచయితలకు పంపండి. వారు మీ లింక్ ద్వారా కస్తూరి విజయం రచయితల సంఘంలో చేరినప్పుడు, మీరు ఆథర్ పాయింట్స్ పొందుతారు.

మీ ద్వారా పదకొండు రచయితలు కస్తూరి విజయంలో చేరిన ప్రతిసారీ, మీరు 2000 పాయింట్స్ వరకు సంపాదిస్తారు. అదనంగా, కస్తూరి విజయం నిర్వహించే పోటీలలో పాల్గొనడం, సమీక్షలు ఇచ్చే పని లేదా స్వచ్ఛంద సేవలందించడం (ఉదాహరణకు ప్రూఫ్-రీడింగ్ లేదా అనువాదం) ద్వారా కూడా మరిన్ని పాయింట్స్ పొందవచ్చు.

## 12. మీ ఆథర్ పాయింట్స్‌ను మీరు వివిధ సేవల కోసం ఉపయోగించవచ్చు:

* 10,000 ఆథర్ పాయింట్స్'తో మీరు ఒక పుస్తకాన్ని (గరిష్టంగా 140 పేజీలతో) పబ్లిష్ చేయించవచ్చు.

* 7,000 ఆథర్ పాయింట్స్'తో మీరు ఒక పుస్తకాన్ని (గరిష్టంగా 140 పేజీలు, కనీసం 31 ప్రతులు) ప్రింట్ చేయించవచ్చు.

* 9,000 ఆథర్ పాయింట్స్'తో, రవీంద్ర భారతి, హైదరాబాద్లో పుస్తక విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించవచ్చు.

* మీ ఆథర్ పాయింట్స్'తో కస్తూరి విజయం బ్రాండెడ్ ఐటెమ్స్ (శాల్స్, టీ-షర్ట్స్ లేదా ఇతర వస్తువులు) కొనుగోలు చేయవచ్చు.

## 13. రచయిత తన ఆథర్ పాయింట్స్ బదిలీ/ డొనేట్ చేయవచ్చా?

అవును చేయవచ్చు. తమ ఆథర్ పాయింట్స్'ని వాటి నిర్ణీత గడువు (చెల్లుబాటు కాలం) పూర్తి అవడానికి పదిహేను రోజుల ముందుగా వేరొకరికి బదిలీ/ డొనేట్ చేయవచ్చు.

## 14. ఆథర్ పాయింట్స్ చెల్లుబాటు కాలం ఎంత?

ఆథర్ పాయింట్స్ చెల్లుబాటు కాలం 180 రోజులు (ఆరు నెలలు).

## 15. నా ఆథర్ పాయింట్స్ గడువు పూర్తి అయితే ఏమవుతుంది?

మీ ఆథర్ పాయింట్స్ గడువు ముగిసినట్లైతే, పేద రచయితలకు పుస్తకాలు ఉచితంగా ప్రచురించి ఇచ్చే సామాజిక కార్యకలాపాలలో కస్తూరి విజయం వారు వాటిని ఉపయోగించుకుంటారు.

## 16. వాలెట్ బ్యాలెన్స్ మరియు రాయల్టీ విషయంలో తరచుగా అడగబడే సందేహాలు

### i. నేను నా పుస్తకం మీద ఎంత రాయల్టీ పొందగలను?

భారతదేశంలో ముద్రిత పుస్తక విక్రయాల రాయల్టీ: కస్తూరి విజయం, అమెజాన్ ఇండియా, ఫ్లిప్కార్ట్ వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా జరిగే మీ పుస్తక విక్రయాలు రచయిత డ్యాష్‌బోర్డ్‌లో చూపబడతాయి. మీరు కనీసం ₹1500 ఆదాయం చేరుకున్న తర్వాత మాత్రమే విత్‌డ్రా చేసుకోవచ్చు.

* అంతర్జాతీయ ప్రింట్ పుస్తక అమ్మకాల రాయల్టీ: అంతర్జాతీయ వేదికలపై అమ్మకాలు 90 రోజులకు ఒకసారి సైట్ లో అప్‌డేట్ చేయబడతాయి. మరియు చెల్లింపులు తదుపరి నెలలో చేస్తారు.
* ఈ-బుక్ అమ్మకాల రాయల్టీ: ఈ-బుక్ అమ్మకాలు 90 రోజులకు ఒకసారి అప్‌డేట్ చేయబడతాయి, మరియు ఆదాయం తదుపరి నెలలో చెల్లించబడుతుంది.

### ii. కనీస చెల్లింపు ఎంత?

కనీస చెల్లింపు ₹1500, దీని నుండి GST ఖర్చులు మినహాయించబడతాయి.

### iii. కస్తూరి విజయం వారికి పుస్తక ధర లేదా చెల్లింపు నిబంధనలను మార్చే హక్కు ఉందా?

అవును, ముందస్తు హెచ్చరిక చేయకుండానే ఎప్పటికప్పుడు పుస్తక ధరను, లేదా నిబంధనలను మార్చే హక్కు కస్తూరి విజయంకి ఉంది.

**మీకు ఇంకేమైనా సందేహాలు ఉంటే, దయచేసి kasturivijayam@gmail.com కు ఇమెయిల్ చేయండి. మీ సేవ చేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాము.**